RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## శ్రీరామనవమి వేడుకలు...

### వైభవంగా శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతుల వారికి స్నపన తిరుమంజనం

తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 01 గురువారం 18-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం..

### భద్రాద్రి రామయ్య సేవలో తెలంగాణ మంత్రులు..



దక్షిణ అయోధ్యగా పిలిచే భద్రాచలంలో.. సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. ముత్యాలు, పగడాలు, పచ్చులహారంతో.. సీతారాములు మెరిసిపోయారు. మిథిలా స్టేడియంలో వేలాదిమంది భక్తుల నడుమ రాములోరి కళ్యాణం వైభవంగా సాగింది.వేదమంత్రోచ్ఛరణలు, రామనామ స్మరణతో మిథిలా స్టేడియం మార్మోగిపోయింది. ముందుగా.. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత.. కళ్యాణ క్రతువు పూర్తి చేసి.. అభిజిత్ లగ్నంలో సీతమ్మపై జీలకర్ర బెల్లం పెట్టించారు పూజారులు. ఆ వెంటనే.. సీతమ్మకు.. రామదాసు చేయించిన తాళిబొట్టును భక్తులందరికీ చూపించారు. రాములోరి చేతి దగ్గర ఉంచి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం ఇది. రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ప్రతీతి ఉన్న భద్రాద్రి రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, గోవింద నామస్మరణతో మార్మోగిపోయింది. సాధారణంగా భద్రాచలం రామయ్యకు ప్రతి ఏటా శ్రీరామ నవమికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా ఈసారి సీఎస్ శాంతికుమారి.. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. రాములోరి కళ్యాణ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ పాల్గొన్నారు. ఎటువంటి ప్రొటోకాల్ లేకుండా.. సామాన్య భక్తుల్లా రాములోరి కళ్యాణం తిలకిం చారు. సీతారాముల కళ్యాణం పూర్తి కావడంతో.. భక్తులకు రాములోరి తలంబ్రాలను పంచుతున్నారు. ఇందుకోసం ఐదు లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం చేశారు. అలాగే రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేశారు ఆలయ అధికారులు. ముత్యాల తలంబ్రాలను, లడ్డూలను అందించడానికి భద్రాచలంలో 60 కౌంటర్లు ఏర్పాటు చేశారు.

# 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర..



పశ్చిమగోదావరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. జననాయకుడికి అడుగడుగునా నీరాజనం పలుకుతున్నారు.నుదిటిపై గాయం మానకపోయినా.. సడలని ఉక్కు సంకల్పంతో మరింత దృఢ నిశ్చయంతో సీఎం జగన్ తన బస్సుయాత్రను ముందుకు సాగిస్తున్నారు.మేమంతా సిద్ధం 17వ రోజు గురువారం (ఏప్రిల్ 18) షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం బుధవారం విడుదల చేశారు. ఈ యాత్రలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 9 గంటలకు తేతలి రాత్రి బస నుంచి బయలుదేరుతారు.తణుకు, రావులపాలెం, జొన్నాడ మీదుగా పొట్టిలంక చేరుకొని భోజన విరామం తీసుకుంటారు. కడియపులంక, వేమగిరి, మోరంపూడి జంక్షన్, తాడితోట జంక్షన్, చర్చి సెంటర్, దేవి చౌక్, పేపర్ మిల్ సెంటర్ దివాన్ చెరువు, రాజానగరం మీదుగా ‌ు రాజపురం రాత్రి బస శిబిరానికి చేరుకుంటారు.

# టీడీపీ నేతలను ఇరికించాలని వైసీపీ కుట్రలు చేస్తోంది.. చంద్రబాబు ఫైర్

ఏపీ సీఎం వైఎస్ జగన్ మీద దాడి కేసుపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. రాయి దాడి ఘటనతో అధికార వైసీపీ పార్టీ అభాసుపాలైందని విమర్శించారు. నిందితులకు టీడీపీ నేతలతో సంబంధం ఉన్నట్లు ప్రభుత్వం చిత్రీకరిస్తోందని ఆరోపించారు. బోండా ఉమను ఈ కేసులో ఇరికించాలని వైసీపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుండటంతో కుట్రలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజులైనా దాడి ఘటనపై పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదని మండిపడ్డారు.కొందరు అధికారుల చట్ట వ్యతిరేక పోకడలను సహించే ప్రసక్తే లేదని చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగవద్దని సూచించారు. అధికార దుర్వినియోగంపై ఈసీ కూడా దృష్టి పెట్టాలని కోరారు.



# దూకుడు పెంచిన జనసేనాని

### పార్టీ అభ్యర్థులకు భీ ఫారాలు అందచేత
### అవినీతి సర్కార్‌ను కూలదోసేందుకు కష్టపడదాం
### అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా పనిచేయాలి
### పవన్ కళ్యాణ్ పిలుపు

అమరావతి,ఏప్రిల్17: ఏపీలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఏపీలో రాజకీయవేడి పెరుగుతోంది. ఇప్పటికే అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో మునిగి తేలుతున్నారు. నిత్యం జనాల్లోనే వారిని ప్రసన్నం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. తాజాగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ అభ్యర్థులకు బి ఫారాలు అందజేశారు. తొలి ఫారంను జనసేన కీలక నేత నాదేండ్ల మనోహర్, లోకం మాధవికి పవన్ అందజేశారు. తనతో సహా 20 మంది ఎమ్మెల్యే, ఇద్దరు ఎంపీ అభ్యర్థులకు బి ఫారాలను పవన్ ఇచ్చారు. పాలకొండ నుంచి జయకృష్ణ వ్యక్తిగత కారణాలతో రాలేకపోయారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే జనసేన అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ బీఫామ్‌లు అందజేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21 అసెంబ్లీ, ఇద్దరు లోక్‌సభ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నాదెండ్ల మనోహర్‌కు బీఫామ్ అందజేశారు. తెదేపా, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, రెండో పార్లమెంట్ సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలే దేవుళ్లు.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాం. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానానికి కృషి చేస్తాం. విద్య, ఉపాధి అవకాశాలు, అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తాం. వలసలు లేని, పస్తులు లేని వికసిత ఏపీ ఏర్పాటు మనందరి బాధ్యత. జనసేన, తెదేపా, భాజపా కూటమి గెలుపునకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. అవినీతి, రాక్షస పాలనను తరిమికొట్టాలి. అందరూ కలిసి పనిచేయాలి.. ప్రజల్లోకి వెళ్లాలి. వివాదాలకు తావులేకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పార్టీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు చాలా కీలకమని.. ప్రతిఒక్కరూ క్షేత్ర స్థాయిలో పర్యటనలు, ప్రచారం చేయాలన్నారు. ఈ ఐదేళ్లల్లో జరిగిన దాడులు, దారుణాలు ప్రజలకు వివరించాలన్నారు. పవన్ కల్యాణ్ మనపై నమ్మకంతో అవకాశం కల్పించారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రజలకు మనమేం చేస్తామో, ఏమి చేయగలమో వివరించాలన్నారు. బీజేపీ, టీడీపీ నేతలను కలుపుకుని విజయమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. తప్పకుండా నవ శకానికి నాందీ పలికేలా అందరూ కలిసి పని చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.



# నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్




### నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
### ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నోటిఫికేషన్
### 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
### 26న నామినేషన్ల పరిశీలన..29న ఉపసంహరణ
### మే 13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ

న్యూఢిల్లీ/ హైదరాబాద్,ఏప్రిల్17: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు - ఏప్రిల్ 25. ‑ామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ - ఏప్రిల్ 29, ఏపీ, తెలంగాణలో ఎన్నికలు - మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 2వ దశ ఎన్నికలు- ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు- మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. 4వ దశ ఎన్నికలు- మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు- మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్6వ దశ ఎన్నికలు- మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి.7వ దశ ఎన్నికలు- జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

### 27మంది వలంటీర్ల రాజీనామా

ఏలూరు,ఏప్రిల్17: ద్వారకా తిరుమలలో వైసీపీ నాయకులతో కలిసి అధికారుల బరితెగింపు రోజురోజుకూ ఎక్కువవుతోంది. వలంటీర్లతో బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారు. వలంటీర్లను.. వైసీపీ నాయకులను కలవమని ఎంఎల్ఓ అధికారి చెబుతున్నారు. వలంటీర్‌లందరూ రిజైన్ చేయాలని వాట్సాప్ గ్రూప్‌లో వాయిస్ మెసేజ్‌లు పెడుతున్నారు. రిజైన్ చేసిన వాళ్లనే ఎలక్షన్ తర్వాత కంటిన్యూ చేస్తామని ఎంఎల్ఓ అధికారి బెదిరింపులకు పాల్పడుతున్నారు.

చేసేది లేక ద్వారకా తిరుమల మండలంలో 27 మంది వలంటీర్ల రాజీనామా చేశారు. ఎంఎల్ఓ అధికారి జడ్పీ సీఈవో ఆధ్వర్యంలో పనిచేస్తారని ఎంపీడీవో చెబుతున్నారు. వైసీపీకి తొత్తులుగా పనిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు వలంటీర్లలతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తూ.. మరోవైపు వలంటీర్లే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారంటూ వైసీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. జగన్‌తోనే ఉంటామని.. ఉద్యోగానికి రాజీనామా చేసైనా ఆయనను గెలిపించుకుంటామని రాజీనామాలు చేస్తున్నారని చెబుతున్నారు.


# గులకరాయి ఘటనలో దర్యాప్తు ముమ్మరం

### మరొకరిని అరెస్ట్ చేసిన పోలీసులు
### అమాయకులను అరెస్ట్ చేశారన్న వడ్డెర్లు

అమరావతి,ఏప్రిల్17 : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన గులకరాయి దాడి ఘటనలో పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు. టీడీపీ నాయకుడు, వ్డడెర సంఘం నేత వేముల దుర్గారావును మంగళవారంరాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. సింగ్‌నగర్ వంతెన వద్ద ఉ ండగా దుర్గారావును పోలీసులు తీసుకెళ్లారు. అయితే దుర్గారావు అరెస్ట్‌పై కుటుంబీకులు, వ్డడెర కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమాయకులను బలిచేస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. గులకరాయి దాడి ఘటనలో నిన్న ఐదుగురు మైనర్లను పోలీసులు తీసుకెళ్లడంతో సింగ్ నగర్ వ్డడెర కాలనీ వాసుల ఆందోళనకు దిగారు. అమాయకులను బలి చేస్తున్నారంటూ ఆక్రోశం వెల్లగక్కారు. వేముల దుర్గారావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. 'మేము ప్రతి రోజూ పనులు చేసుకుని కుటుంబం పోషించుకుంటాం. మాకు ఏ పార్టీ తో సంబంధం లేదు. ఎవరు డబ్బులు ఇచ్చినా ర్యాలీలకు వెళతాం. జగన్ సభకు రెండు వందలు అంటే మా ఆడోళ్లు వెళ్లారు. మగాళ్లకు మూడు వందలు ఇచ్చారు. నిన్న దుర్గారావు ఎవరు అని పోలీసులు ఇంటికి వచ్చారు. వివరాలు ఏమీ చెప్పకుండా తీసుకెళ్లారు. ఇప్పుడు జగన్ పై రాయి వేశారని చెబుతున్నారు. సీఎంపై దాడి చేసే అంత ధైర్యం మా వాడికి లేదు.

# అయోధ్యలో అద్భుత దృశ్యం? బాలరాముడికి సూర్య తిలకం

లక్నో: అయోధ్యలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. అయోధ్య బాలరాముడి నుదుటన సూర్యకిరణాలు ప్రసరించాయి. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున రాముడి నుదుటన కిరణాలతో సూర్యతిలకం దిద్దారు. రాముడి నుదుటన మూడున్నర నిమిషాలపాటు సూర్యతిలకం



దిద్దారు. దాదాపు రెండు నిమిషాల పాటు పూర్తిస్థాయి తిలకంగా రాముడు దర్శనమిచ్చారు. రాముడి నుదుటన 58 మిల్లిమీటర్ల పరిమా ణంలో సూర్య కిరణాలు ప్రసరించాయి. శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులు సూర్యతిలకం వీక్షించేందుకు అలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.సూర్య కిరణాలు రాముడి నుదిటిపై ప్రసరించేందుకు కటకాలు, అద్దాలు, గేర్‌బాక్సులను ఉపయోగిం చామని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. సూర్య చంద్రరాశుల తిథులు 19 ఏళ్లకు ఒకసారి కలుస్తాయి కావునా 19 గేర్ బాక్స్‌లను ఉపయోగించినట్టు సమాచారం.

# సంపాదకీయం

గురువారం 18-04-2024

## వ్యక్తిగత స్వేచ్ఛ ఎండమావేనా

రాజకీయాల్లో పార్టీల వ్యూహాలు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను, విపక్షాలను కట్టడి చేయడానికి అధికార పార్టీలు ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా మార్చుకుంటున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఫోన్ ట్యాపింగ్‌కు కూలిపోయిన రాజ్యాలు, రాజ్యాధినేతలున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అధికారంలో ఉన్న పార్టీలన్నీ తన బలాన్ని ప్రజాభిమానంతో పెంచుకోవడం కన్నా ప్రత్యర్థుల కదలికలను, వ్యూహాలను ఫోన్ ట్యాపింగ్‌తో తెలుసుకుని కౌంటర్‌గా వ్యూహాలు అమలు చేయడంతో పాటు ప్రత్యర్థులను లేదా తస్మదీయులపై కేసులు పెట్టడం కూడా సరికొత్త రాజనీతిగా కనిపిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను 'టెలిఫోన్ ట్యాపిం గ్' కుదిపివేస్తున్నది. పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిజెపిలు 'టెలిఫోన్ ట్యాపింగ్' ను ప్రధాన ఆయుధంగా మార్చుకోవడంతో లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే ప్రధానాంశంగా మారింది. ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. అగ్ర రాజ్యంగా పేరు పొందిన అమెరికాలో 1974లోనే ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేరారోపణ రుజువు కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఇది వాటర్ గేట్ కుంభకోణంగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రకెక్కింది. దేశంలో కూడా గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటకలలో అధికార పార్టీలు తమ ప్రత్యర్థులపై నిఘాను అనధికారికంగా అమలు చేసి అప్రతిష్ఠపాలయ్యారు. ముఖ్యంగా కర్నాటకలో అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే తన ప్రధాన ప్రత్యర్థి దేవగౌడపై టెలిఫోన్ ట్యాపింగ్ చేసి ఆధారాలతో సహా దొరికిపోయి నైతిక బాధ్యతగా రాజీనామా చేశారు. చరిత్రలో ఇలాంటివి అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో జరుగుతున్నా బయటికి వచ్చేవి కొన్ని మాత్రమే. గతంలో ప్రభుత్వాలు, రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఇరుక్కుపోయిన చేదు అనుభవాలున్నా రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌నే ఆయుధంగా మార్చుకోవడం ఆధునిక రాజ్యనీతిగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ రోజుకో మలుపు తిరుగుతున్నది. సీనియర్ పోలీసు అధికారులు సహా అనేక మంది రాజకీయ నేతలు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. అయితే ఇవి సాక్ష్యాధారాలతో ఎలా రుజువు అవుతాయనేది ఇప్పుడే చెప్పలేకున్నా అసలు టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం టెలిఫోన్‌ను ట్యాప్ చేయడం నేరం. దీనికి తగిన శిక్షలున్నాయి. రాజకీయ నేతలెవరికీ ఈ చట్టం ప్రకారం శిక్షలు పడలేదు. ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ సెక్షన్ 5(2) ప్రకారం ఇతరుల ల్యాండ్ లేదా మొబైల్ ఫోన్ సంభాషణలు వినడం నేరం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తిగా భంగకరం. దేశ రక్షణ, సమగ్రత, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిన అరుదైన సందర్భాలలోనే ట్యాపింగ్‌ను అనుమతిస్తారు. అది కూడా కేంద్ర, రాష్ట్ర హోం సెక్రటరీలు అనుమతించాలి. ట్యాపింగ్‌కు అనుమతి అవసరమనుకుంటే హోం సెక్రటరీలు తొలుత 2 నెలలకే అనుమతిస్తూ ట్యాపింగ్ ఆర్డర్ ఇస్తారు. అది ప్రత్యేక పరిస్థితిలో 6 నెలలకు మించకూడదు. దీనిని నియంత్రించడానికి ప్రత్యేక రివ్యూ కమిటీ కూడా ఉంటుంది. దీనికి తోడు సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో టెలిఫోన్ ట్యాపింగ్ చట్ట అనుమతి దుర్వినియోగం కాకుండా అనేక పరిమితులు కూడా విధించింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో ట్యాపింగ్ అనేది అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. నేటి ప్రధాని నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా టెలిఫోన్ ట్యాపింగ్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో ఒక మహిళ టెలిఫోన్‌ను ట్యాప్ చేశారని అప్పట్లో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ట్యాపింగ్‌లో కూడా ఆధునికత చోటు చేసుకున్నది. టెక్నాలజీ పెరుగుదలతో పాటు సంభాషణలు వినే రికార్డు చేసే అత్యాధునిక సామగ్రి ప్రపంచ విపణిలో సులభంగా దొరుకుతున్నది. ముఖ్యంగా ఇజ్రాయెల్ దేశం పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెలిఫోన్ ట్యాపింగ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నదని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నది. కాని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్‌ను నియంత్రించే ప్రత్యేక చట్టాలు ఎవరూ చేయడం లేదు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 100,000 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్ అక్రమంగా ట్యాప్ చేయబడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, రియాల్టర్లు, ప్రముఖ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే.. సినీ, వ్యాపార ప్రముఖులను బ్లాక్ మెయిల్ చేసి.. వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు దోచుకున్నట్టు ఆరోపణలున్నాయి. ట్యాపింగ్ ఆరోపణలు ఆధారాలతో సహా రుజువు కాకపోవడంతో ఎవరికీ శిక్షలు పడడం లేదు. ఈ చట్టం అంటే భయం కూడా ఎక్కడా లేదు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ప్రత్యర్థులపై ట్యాపింగ్ వాడుకోవడం షరా మామూలుగా మారింది. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ పెడ ధోరణులను అరికట్టే విశాల హృదయమున్న పాలకులెవరో చూడాలి.

# శిరోముండనం కేసు సవాల్

కాకినాడ, ఏప్రిల్ 17 ఎన్నికల ముంగిట అధికార వైసీపీకి షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేతకు ఏడాదిన్నర జైలు శిక్ష పడింది. 28 ఏళ్ల కిందట దళితులను హింసించి.. శిరోముండనం చేసినందుకు కోర్టు కఠిన శిక్ష విధించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఇది సంచలనంగా మారింది. సరిగ్గా నామినేషన్ల పర్వం ప్రారంభమవుతుందనగా కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సదరు నేత ఆందోళనకు గురయ్యారు. ఇంతకీ ఆ నేత ఎవరంటే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు. 1996లో త్రిమూర్తులు టిడిపి కీలక నేతగా ఉండేవారు. తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం లో 1996 డిసెంబర్ 29న దళితులపై దాడి జరిగింది. ఐదుగురు దళితులను దారుణంగా హింసించారు. ఇద్దరికి శిరోముండనం కూడా చేశారు. ఈ కేసులో తోట త్రిమూర్తులు నిందితుడిగా ఉన్నారు. గత 28 సంవత్సరాలుగా విచారణ కొనసాగుతూనే ఉంది. 148 సార్లు కేసు వాయిదా పడింది. దీనిపై దళిత సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. అయితే ఈ కేసుకు సంబంధించి తుది తీర్పును విశాఖపట్నం కోర్టు మంగళవారం ప్రకటించింది. తోట త్రిమూర్తులకు 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.2.50 లక్షల జరిమానా విధించింది. టిడిపిలో కీలక నేతగా ఉన్న తోట త్రిమూర్తులు గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అనంతరం ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు మండపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరో వైపు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ తరుణంలో కోర్టు 18 నెలల పాటు శిక్ష విధించడంతో సంచలనం గా మారింది. ఈ కేసు విషయంలో పై కోర్టులో త్రిమూర్తులు సవాల్ చేసే అవకాశం ఉంది. ఒకవేళ చట్టపరంగా ఇబ్బందులు ఎదురైతే.. ఆయన కుటుంబంలో మరో వ్యక్తి మండపేట నుంచి బరిలో దిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే తోట త్రిమూర్తులు అయితేనే గట్టి అభ్యర్థి అవుతారు. ఈ నేపథ్యంలో ఆయనకు జైలు శిక్ష విధించడంతో వైసీపీ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

జగన్ ప్రచార సభల్లో నిందితుడు

ఏపీ రాజకీయాల్లో చిత్ర విచిత్రాలు బయటపడుతున్నాయి. రాజకీయ ముసుగులో కొన్ని కేసుల్లో నిందితులు తప్పించుకొని తిరుగుతున్నారు. ఇప్పుడు వారు బయటకు వస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనాపరమైన అంశాలకు సంబంధించి కోర్టుల నుంచి అభ్యంతరాలు వచ్చాయి. ఒకానొక దశలో శాసన వ్యవస్థలో న్యాయవ్యవస్థ జోక్యం ఏమిటని వైసీపీలోని కీలక ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు సైతం కోర్టుల జోక్యాన్ని తప్పుపట్టారు. ఆ సమయంలో వైసీపీ సానుభూతిపరులు రెచ్చిపోయారు. సోషల్ మీడియా వేదికగా చేసుకుని రంకెలు వేశారు. అయితే వారిలో కొందరిని అరెస్టు చేశారు. మరికొందరు తప్పించుకుని తిరుగుతున్నారు. అందులో ఒకరు మణి అన్నపురెడ్డి. ప్రస్తుతం సీఎం ఎన్నికల ప్రచారంలో అన్నపురెడ్డి మారువేషంలో ప్రత్యక్షం అయినట్లు ప్రచారం జరుగుతోంది. మణి అన్నపురెడ్డి అమెరికాలో ఉండేవారు. వైసిపి పాలనకు ఇబ్బంది పెడుతున్న న్యాయమూర్తులు అంటూ అప్పట్లో అనుచిత వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఉండే అన్నపురెడ్డిని పట్టుకునేందుకు ఇంటర్ పోల్ సాయం తీసుకుంటామని అప్పట్లో సిపిఐ కోర్టుకు స్పష్టం చేసింది. కానీ ఇంతవరకు అరెస్టు చేయలేదు. ఆ అంశమే మరుగున పడింది. ఇప్పుడు అదే మణి అన్నపురెడ్డి ఇండియాలో ప్రత్యక్షమయ్యారు. సీఎం జగన్ ప్రచార సభల్లో కనిపిస్తున్నారు. అయితే ఆయన పేరు మార్చుకున్నట్లు తెలుస్తోంది. వేషం, ఆహార్యం, హావ భావాలు మార్చుకున్నారు. శివ అన్నపురెడ్డి గా పిలవబడుతున్నారు. బోడి గుండు చేయించుకుని, మీసాలను విచిత్రంగా పెంచుకొని.. ఎవరు గుర్తుపట్టకుండా తిరుగుతున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన గురించి మీడియాకు ఎవరో సమాచారం అందించారు. ఆయన సోషల్ మీడియా ఖాతాల వివరాలను కూడా అందించారు. దీంతో గుట్టు కాస్త రట్టు అయింది. కేవలం న్యాయమూర్తి పై అనుచిత వ్యాఖ్యలే కాదు. ఇప్పుడు కొత్తగా నకిలీ పాస్పోర్ట్ అంశం కూడా వెలుగులోకి వచ్చింది. మణి అన్నపురెడ్డి అనే పేరు ఎలా మార్చుకున్నారు? పాస్పోర్ట్ కూడా ఎలా మేనేజ్ చేశారు? తన పేరును ఈజీగా మార్చేసుకుని ఇంటర్ పోల్ పోలీసుల కన్ను గప్పారా? అన్న బలమైన చర్చ నడుస్తోంది. చిన్న లుక్ అవుట్ నోటీసు జారీ చేస్తేనే.. ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేస్తారు. మరి ఈ శివ అలియాస్ మణి అన్నపురెడ్డి ఎలా తప్పించుకున్నారు? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆయన అరెస్టు ఖాయంగా తేలుతోంది. అయితే సీఎం జగన్ ప్రచార సభల్లో ఆయన కనిపిస్తుండడంతో.. అరెస్టు చేసే సాహసం చేస్తారా? అనే సందేహం కలుగుతోంది.

# సేఫ్ గేమ్ లో బీజేపీ




విజయవాడ, ఏప్రిల్ 17 ఏపీ విషయంలో బిజెపి హై కమాండ్ సేఫ్ గేమ్ ఆడుతోందా? ఇక్కడ ఎవరు గెలిచినా తమ వారేనని భావిస్తోందా? అందుకే పెద్దగా తల దూర్చడం లేదా? పేరుకే కూటమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల పై ప్రత్యేకంగా దృష్టి సారించిన బిజెపి.. ఏపీ విషయంలో మాత్రం పెద్దగా పట్టించుకోవడం లేదు. 2019 ఎన్నికల తర్వాత తెలంగాణపై సారించిన దృష్టి కూడా.. కనీసం ఏపీ పై పెట్టలేదు. గత ఐదేళ్లుగా అన్ని అంశాల్లో జగన్ ప్రభుత్వానికి కేంద్రం మద్దతు ఇస్తూ వచ్చింది. తాజాగా తెలుగుదేశం కూటమిలో చేరింది. అయినా సరే ప్రచారంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదు. ఈ లెక్కన ఎవరు గెలిస్తే.. వారు తమ వారేనన్నట్టు బిజెపి వ్యవహరిస్తోంది. ఆరు నెలల కిందట తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ప్రధాని మోదీ నుంచి కేంద్ర మంత్రుల వరకు క్యూ కట్టారు. గెలుపే లక్ష్యంగా పావులు కదిపారు. చివరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సైతం ప్రధాని మోదీ, అమిత్ షా హాజరయ్యారంటే ఎంత ప్రాధాన్యం ఇచ్చారో అర్థం అవుతోంది. అటు కర్ణాటకలో జేడిఎస్ తో పొత్తు పెట్టుకున్న బిజెపి చాలా యాక్టివ్ గా పని చేస్తోంది. అటు తమిళనాడులో సైతం పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళ సైని తమిళనాడు తీసుకెళ్లి పోటీలో పెట్టించారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో.. ఒక్క ఏపీ తప్పించి.. మిగతా చోట్ల బిజెపి యాక్టివ్ గా పనిచేస్తుండడం చర్చకు కారణమవుతోంది. ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి ఏకపక్ష విజయం దక్కుతుందని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా రామ మందిర నిర్మాణం మైలేజ్ గా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు. కానీ లోలోపల భయం వెంటాడుతోంది. అందుకే దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టారు. తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా బిజెపికి పది అసెంబ్లీ, ఆరు పార్లమెంట్ స్థానాలను కేటాయించారు. పొత్తు కుదిరిన తర్వాత నరేంద్ర మోడీ చిలకలూరిపేట సభకు హాజరయ్యారు. అయితే ఇది జరిగి నెల రోజులు అవుతున్నా.. అటు తరువాత బిజెపి పెద్దలు కానీ, ఏపీలో ఉన్న సీనియర్ నేతలు కానీ ప్రచారానికి రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం బిజెపి తరఫున పోటీ చేస్తున్న వారంతా ప్రో టీడీపీ నేతలేనని ఆరోపణలు ఉన్నాయి. అందుకే సీనియర్లు ముఖం చాటేస్తున్నారు. 2014లో బిజెపితో కలిసి చంద్రబాబు అడుగులు వేశారు. పవన్ బయట నుంచి మద్దతు ప్రకటించారు. 2019లో ఒంటరిగా పోటీ చేసిన టిడిపి ఘోర పరాజయం పాలైంది. దీంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా పొత్తుతో ముందుకెళ్లాలని చంద్రబాబు చేసిన ప్రయత్నాలకు కేంద్ర పెద్దలు అంగీకరించారు. అయితే 2019 ఎన్నికల తరువాత జగన్ ప్రభుత్వానికి మోడీ అంశాల వారిగా మద్దతుగా నిలుస్తూ వచ్చారు . అందుకే ఏపీలో ఇటు కూటమి అభ్యర్థులు గెలిచినా.. అటు వైసిపి అభ్యర్థులు గెలిచినా.. తమకు మద్దతుగా నిలుస్తారని బిజెపి భావిస్తోంది. అందుకే ఆంధ్ర రాజకీయాల్లో తల దూర్చడం లేదన్న టాక్ నడుస్తోంది. కేవలం ఏపీ విషయంలో బిజెపి తన చేతికి మట్టి అంటకుండా సేఫ్ గేమ్ ఆడుతోందని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

## కిరణ్ కుమార్ రెడ్డి నెగ్గుకు రాగలరా...




తిరుపతి, ఏప్రిల్ 17 మ్మడి ఏపీలో జాక్ పాట్ సీఎం అంటే ముందుగా గుర్తొచ్చేది నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. మూడుసార్లు ఎమ్మెల్యే.. ఆపై స్పీకర్ నుంచి ఏకంగా సీఎం అయ్యారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో సీఎం పీఠంపై రోశయ్య కూర్చున్నారు. కానీ ఉమ్మడి ఏపీలో సామాజిక సమీకరణలు చూసి కాంగ్రెస్ హై కమాండ్ కిరణ్ కుమార్ రెడ్డికి అవకాశం ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో చివరి సీఎం కూడా ఆయనే. కానీ రాష్ట్ర విభజన, వైసీపీ ఆవిర్భావంతో కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడింది. కిరణ్ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. చివరకు ఆయన బిజెపి గూటికి చేరాల్సి వచ్చింది. ప్రస్తుతం కిరణ్ రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వైసిపి సిట్టింగ్ ఎంపీ మిధున్ రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. గత పది సంవత్సరాలుగా రాజకీయంగా కిరణ్ తెరమరుగయ్యారు. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే తన చిరకాల ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిథున్ రెడ్డిని ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి రాజంపేట ఏమంత సేఫ్ జోన్ కాదు. ఇక్కడ బిజెపికి బలం అంతంత మాత్రమే. కేవలం టిడిపి బలంపై ఆధార పడాల్సిందే. అటు తెలుగుదేశం పార్టీ సైతం గెలిచింది 25 సంవత్సరాల కిందటే. వైసీపీ ఆవిర్భావం నుంచి ఈ నియోజకవర్గ ఆ పార్టీకి పెట్టని కోటగా ఉంది. 2014లో కూటమి స్ట్రాంగ్ వేవ్ లో ఉన్నప్పుడు రాజంపేటలో కూటమి అభ్యర్థిగా పురందేశ్వరి పోటీ చేశారు. కానీ ఆమెపై మిధున్ రెడ్డి లక్ష డెబ్బై నాలుగు వేల ఓట్లతో గెలుపొందారు. 2019 ఎన్నికల్లో అయితే వైసిపికి రెండు లక్షల 68 వేల ఓట్ల మెజారిటీ దక్కింది. అటువంటి నియోజకవర్గం నుంచి కిరణ్ పోటీ చేయడం సాహసం అనే చెప్పాలి. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్లు వైసిపి చేతిలోనే ఉన్నాయి. అందులో పుంగనూరులో తన చిరకాల ప్రత్యర్థి అయిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అక్కడ పార్లమెంట్ స్థానానికి కూడా భారీ ఆధిక్యత వస్తుంది. మిగతా ఆరు నియోజకవర్గాల్లో సైతం వైసీపీ స్ట్రాంగ్ గా ఉంది. అయితే పూర్వాశ్రమంలో తనతో పాటు పనిచేసిన కాంగ్రెస్ నేతలు వైసీపీలోకి వెళ్లిపోయారు. వారి సహకారాన్ని కిరణ్ అర్థిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో కిరణ్ గెలవకూడదని పెద్దిరెడ్డి భావిస్తున్నారు. కానీ కిరణ్ మాత్రం గెలిచి కేంద్ర మంత్రి కావాలని అనుకుంటున్నారు. అందుకే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు. కిరణ్ హయాంలో రాజంపేట పార్లమెంట్ స్థానానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చాయి. కాంగ్రెస్ నేతలకు అప్పట్లో స్వేచ్ఛ ఇచ్చారు. కిరణ్ కు మంచి పేరు కూడా ఉంది. అక్కడ పెద్దిరెడ్డి వ్యతిరేకులంతా ఏకమవుతున్నారు. కిరణ్ కు అండగా నిలబడుతున్నారు. అయితే రాజంపేట పార్లమెంట్ స్థానం వైసీపీకి మంచి బలమున్న సీటు. అక్కడ గాని కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తే కచ్చితంగా కేంద్రమంత్రి అవుతారు. అందుకే ఆయన సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి

# అనంత తమ్ముళ్లు సెట్ అయినట్టేనా

అనంతపురం, ఏప్రిల్ 17 న్న మొన్నటి వరకు ఆ నేత ఆగ్రహంతో ఊగిపోయిన అనంతపురం అర్బన్ టీడీపీ ఇంచార్జ్ ప్రభాకర్ చౌదరి నెమ్మదించారు. పార్టీ క్యాడర్ సైతం ఈ సారి మా నాయకుడికి కాదని వేరొకరికి టికెట్ ఎలా ఇచ్చారు కచ్చితంగా మేము పార్టీ ని ఓడిస్తాం అని చాలెంజ్ చేశారు. పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు కూడా చేస్తాం అని హెచ్చరించారు. కట్ చేస్తే పది రోజుల్లో సీను మొత్తం మారిపోయింది. ఆగ్రహంతో ఊగిపోయిన ఆ నేత అధినాయకుడు చంద్రబాబుతో చర్చల అనంతరం నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని వస్తా అంటూ కూడా హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిది అలాంటి జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ అనంతపురం అర్బన్ టికెట్ విషయంలో ఆగ్రహ జ్వాలలు ఎగసిపడ్డాయి. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కాదని మరో వ్యక్తి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అధినాయకత్వం టికెట్ కేటాయించడంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరి వర్గీయులు పార్టీ ఆఫీస్ ను కూడా తగలబెట్టారు. పార్టీకి ముకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. వెంకటేశ్వర ప్రసాద్ ఎవరు అంటూ కూడా తీవ్రంగా వ్యతిరేకించారు. పార్టీ కోసం కష్టపడిన మానేతను కాదని కొత్త వ్యక్తికి టికెట్ ఎలా కేటాయిస్తారు ఆగ్రహంతో ఊగిపోయారు. సీన్ కట్ చేస్తే ప్రభాకర్ చౌదరితో ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, పార్టీ పరిశీలకుడు నాని చర్చలు ఫలించకపోవడంతో ఏకంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కలగచేసుకుని వైకుంఠం ప్రభాకర్ చౌదరికి సర్ది చెప్పాడు.. అధినేత మాట కాదనలేక మీరు చెప్పినట్లు నడుచుకుంటానంటూ అనంతపురం అర్బన్ లో వెంకటేశ్వర ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని హామీ కూడా ఇచ్చాడు.. దీంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో నిప్పుగా ఉన్న క్యాడర్ ఒక్కటైపోయారు. అది నేత చంద్రబాబు పార్టీ నేతల చర్చల అనంతరం అనంతపురం తిరిగి వచ్చిన వైకుంఠం ప్రభాకర్ చౌదరిని కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ చౌదరి నివాసంలో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ క్యాడర్ మాజీ కార్పొరేటర్లు వివిధ రకాల పోస్టుల్లో ఉన్న నేతలందరూ తోను విడివిడిగా సమావేశం అయి పార్టీ గెలుపు కోసంకృషిచేయాలని ఇద్దరు ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. పార్టీలో ఏ పదవి లేకుండా పనిచేయటం ఎలా అంటూ కూడా కొందరు నేతలు బాహటంగానే చెప్పడంతో రాష్ట్ర పార్టీ పరిశీలకుడు నాని.. ఎమ్మెల్సీ రాంగోపాల్ ఇతర నేతలు అధినేత దృష్టికి తీసుకెళ్లడంతో వైకుంఠం ప్రభాకర్ చౌదరికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా హోదా కల్పించారు. దీంతో ప్రభాకర్ చౌదరి వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ సైపుల్లా కుమారుడు కేఎం జకీ ఉల్లా కూడా అనంతపురం అర్బన్ లో మంచి పేరున్న నాయకుడు. 1983 నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న తమ కుటుంబాన్ని కాదని ప్రతిసారి మరొకరికి అవకాశం ఇస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. పార్టీ పరిశీలకుడు నాని, నాకు ఎందుకు టికెట్ ఇవ్వట్లేదని జకీ ఉల్లా ప్రశ్నించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన నాకు కాదని కొత్త వారికి టికెట్ ఇవ్వడం ఏంటి అని వారికి ఉన్న అర్హతలు ఏమిటి నాకు లేనిది ఏంటి అని ప్రశ్నించారు. అయితే ఆదినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఈ విషయంపై సమాధానం ఇవ్వాలని జక్కివుల డిమాండ్ చేశారు. చంద్రబాబు తో మాట్లాడిన తర్వాత తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని జక్కివుల్లా తెలిపినట్లు సమాచారం.

## చంద్రబాబు బెయిల్ రద్దవుతుందా

విజయవాడ, ఏప్రిల్ 17, ఎన్నికల సంగ్రామం ఉధృతంగా జరుగుతున్న ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ గండం పొంచి ఉంది. బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ పిటిషన్ వేయడం ఉత్కంఠ రేపుతోంది. సీఐడీ ఇప్పుడే ఎందుకీ పిటిషన్ వేసింది ? అనేదీ రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలంటూ సీఐడీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ తరపున వాదనలు వినిపించిన రంజిత్ కుమార్.. చంద్రబాబు బెయిల్ షరతులను ఉల్లంఘించారని ఆరోపించారు. చంద్రబాబు తనయుడు లోకేష్ ఇటీవల పలు టీవీ ఛానెళ్ల ఇంటర్వ్యూలో మాట్లాడిన వ్యాఖ్యలు, రెడ్ డైరీ పేరుతో హెచ్చరికలను కూడా ప్రస్తావించారు. రెడ్ బుక్‌లో అధికారుల పేర్లు నోట్ చేసుకుంటున్నాం.. అధికారంలోకి వచ్చాక అందరి పని చెప్తాం అంటూ లోకేష్ బెదిరిస్తున్నారని సీఐడీ వ్యాఖ్యానించింది. లోకేష్ మాట్లాడితే చంద్రబాబు బెయిల్ షరతులు ఉల్లంఘించినట్టు ఎలా అవుతుందంటూ.. చంద్రబాబు తరపు లాయర్ సిద్దార్థ్ లూథ్రా వాదించారు. దీంతో తదుపరి విచారణ మే 7కు వాయిదా వేసిన సుప్రీం కోర్ట్. బెయిల్ షరతులు ఉల్లంఘించవద్దంటూ చంద్రబాబును ఆదేశించింది భారత అత్యున్నత న్యాయస్థానం.

# జల్లెడ పడుతున్న పోలీసులు

రాయ్ పూర్, ఏప్రిల్ 17, పార్లమెంట్ ఎన్నికల వేళ ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ అడవుల్లో రక్తం ఏరులై పారింది. పచ్చని అడవులు ఎర్రని రక్తంతో ఎరుపెక్కాయి. బస్తర్ రీజియన్‌లోని కాంకేర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య మంగళవారం మధ్యాహ్నం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో దాదాపు40 మంది మావోయిస్టులు మరణించినట్లు సమాచారం. ఇప్పటి వరకూ 29 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక భద్రతా దళాలకు చెందిన ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. మృతుల్లో ఇప్పటివరకు ముగ్గురిని గుర్తించారు. వారిలో ఇద్దరు తెలంగాణకు చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. మృతుల్లో మరికొందరు తెలంగాణ వాసులు ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరో రెండు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం కానుండగా ఆ రాష్ట్రంలో అతిపెద్ద ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈ ఏడాదిలో 4 నెలల వ్యవధిలో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 79 మంది మావోలు మృతి చెందారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బీఎస్ఎఫ్, డీఆర్జీ బలగాలు– మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 40 మంది మావోయిస్టులు మృతి చెంది ఉంటారని బస్తర్ ఐజీ పి సుందర్‌రాజ్, ఎస్పీ కళ్యాణ్ ఎలిసెల్లి మంగళవారం రాత్రి వేర్వేరు ప్రకటనల్లో వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ సుగులూరి చిన్నన్న అలియాస్ విజయ్, అలియాస్ శంకర్‌రావు ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు.

# ఏపీలో మలుపు తిరుగుతున్న రాయి రాజకీయాలు

విజయవాడ, ఏప్రిల్ 17 ఏపీలో దాడుల రాజకీయం ఆసక్తికరంగా మారింది. గతంలో విశాఖపట్నం ఎయిర్ పోర్టులో జగన్ పై కోడి కత్తిదాడి జరిగింది. ఈ సారి రోడ్డుపై గులకరాయితో దాడి జరిగింది. అంతా చంద్రబాబే చేశారని వైసీపీ నేతలు రాజకీయం ఓ రేంజ్ లో చేస్తున్నారు. టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. 2019లో ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి దాడి.. ఆ తర్వాత దాని చుట్టూ జరిగిన రాజకీయం ఏపీలో ఇప్పటికీ హాట్ టాపిక్ గానే ఉంది. ఇప్పుడు రాయితో దాడి జరిగింది. ఇలా రాయి పడిందని తెలిగానే అలా వైసీపీ నేతలు చంద్రబాబు పేరుతో రోడ్డు మీదకు వచ్చేశారు. ఎన్నికల సమయంలో తమకు సవాళ్లుగా మారిన అన్ని అంశాలకు పరిష్కారం లభించినట్లేనని వైసీపీ నేతలు ప్రకటనలు చేయడం ప్రారంభించారు. అది తప్ప మరో ఇష్యూ లేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్రకు వస్తున్న స్పందనపై భిన్నాభిప్రాయాలున్నాయి. సీఎం భద్రత కోసం ప్రత్యేకంగా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు సీఎం జగన్. అయినా ఎన్నికల సమయంలో దాడి జరిగింది. కానీ ఈ దాడిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీఎంగా జగన్ తనకు తన కుటుంబానికి స్పెషల్ సెక్యూరిటీ ఏర్పాటు చేసుకునే ముందే సీఎంకు హై రేంజ్ సెక్యూరిటీ ఉంటుంది. ఆయన రోడ్డు మీదకు రావాలంటే మొత్తం ఇంటలిజెన్స్ పోలీసులు ముందుగానే జనంలోకి కలిసిపోయి ఎవరైనా నిరసనలు చేస్తారేమో చూస్తారు. వారిని పట్టుకుంటారు. రాళ్లేసేవాళ్లుంటే అలక్ష్యం చేయరు.తర్వాత రోప్ పార్టీ ఉంటుంది. ఇలా చెప్పుకుంటూ పోతే సీఎం భద్రతా వ్యవస్థ చాలా పటిష్టంగా ఉంటుంది. అయినా గులకరాయి పడింది. సీఎం జగన్ సాధారణంగా బస్సు టాప్ పై ఎక్కరు. నైట్ కరెంట్ ఆపేసి చేసిన రోడ్ షోలో అయితే అసలు సెక్యూరిటీ ప్రోటోకాల్ ప్రకారం బయటకు రారు. ముఖ్యమంత్రి స్వయంగా తన భద్రత కోసం ఇన్ని చర్యలు తీసుకుంటున్నా కానీ రాయి వచ్చి పడింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై రాయి వేయడం అంటే చిన్న విషయం కాదు. సీఎం ప దవిలో వ్యక్తి ఉండవచ్చు కానీ ఆయన వెనుక ఓ వ్యవస్థ ఉంటుంది. ఆ వ్యవస్థపై దాడి చేయడం అంటే చిన్న విషయం కాదు. చాలా సీరియస్ గా తీసుకోవాలి. అందులో ఉన్న భద్రతా లోపాల దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ లోతైన దర్యాప్తు చేయాలి. కానీ రాయి పడిన తర్వాత పోలీసుల స్పందన చాలా తేలికగా ఉంది. రాయి వేసిన వాళ్లెవరో కనీసం గుర్తించేందుకు ప్రయత్నించలేదు. జగన్ వస్తున్న సమయంలో జనాల్ని మీడియాతో పాటు ఇతర మీడియాలు కూడా చాలా వరకూ వీడియోలు తీశాయి. రాయి వచ్చిన వైపు నుచి ఇ ఇరవై ముప్పై మంది ఉంటారు. ఆ కొద్ది మందిని అందర్నీ అదుపులోకి తీసుకుని ఉంటే ఎవరు రాయి వేశారో.. ఎందుకు రాయి వేశారో తేలిపోయేదని.. కానీ ఆ దిశగా ఆలోచించలేదని విపక్ష నేతలు ?రోపిస్తున్నారు. రాయి విసిరిన వాళ్ల కోసం అసలు చూడలేదు. ఇప్పుడు రాయి చేతితోనే విసిరాడని.. ఎవరో తెలుసుకోవాల్సి ఉందని సీపీ చెబుతున్నారు. అయితే పోలీసుల వద్ద పూర్తి సమాచారం లేకపోవడంతో.. ఇన్ఫర్మేషన్ ఇచ్చిన వారికి రెండు లక్షలు ఇస్తామని ప్రకటన చేశారు. కనీస విచారణ పోలీసులు చేయకుండానే జగన్ పై రాయి దూసుకు వస్తే.. దానికి చంద్రబాబే కారణం అని ఆరోపించి సానుభూతి రాజకీయాలు ప్రారంభించగానే వైసీపీ రాజకీయంపై టీడీపీ కూడా వెంటనే కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. కోడికత్తి డ్రామా టూ అంటూ అనేక ఉదాహరణలు చెప్పడం ప్రారంభించారు. సాధారణంగా చీకటి ప డేసరికి.. అందరికీ గుర్తు చేసి.. చీకటి పడిందని చెప్పి మరీ బస్సులోకి వెళ్లిపోతారు జగన్. కానీ విజయవాడలో చీకటి పడినా బస్సు మీద నిలబడే వెళ్లారు. ఆ సమయానికి సెక్యూరిటీ వాళు అంతా కింద కూర్చున్నారు. రాయి దూసుకొచ్చిన తర్వాతనే మళ్లీ తిరిగి వచ్చారు. కొన్ని కెమెరాలు ఆ రాయి పడటాన్ని షూట్ చేశాయి. వీటన్నింటినీ వెనుక స్క్రిప్ట్ ఉందని టీడీపీ నేతలంటున్నారు. ఇలా దాడి జరుగుతుందని తెలిసినట్లుగా వెంటనే వైసీపీ సోషల్ మీడియా రాజకీయ, సింపతీ డ్రామాలు ప్రారంభించేసిందని.. జగన్మోహన్ రెడ్డి నటనా నైపుణ్యం గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదని ఇదంతా స్క్రిప్ట్ అని ఆరోపిస్తున్నారు. ఐదేళ్లలో చంద్రబాబు మీద బహిరంగంగా చంద్రబాబు మీద రాళ్ల దాడులు చేశారు. మార్కాపురంలో చంద్రబాబుపై వేసిన రాళ్లు తగిలి ఓ వృద్ధుడు చనిపోయాడని అప్పుడు వైసీపీ నేతలు అన్న మాటల్ని వైరల్ చేశారు. ?వైసీపీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డిపై పడిన రాయి గురించి మాత్రమే మాట్లాడుతున్నారు. ఇదే క్రమంలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడును విశాఖ నగరంలోని గాజువాకలో ఆదివారం రాత్రి రాయితో కొట్టారు. అయితే ఆ రాయి గురి తప్పింది. కొట్టిన వ్యక్తి పక్కనే ఉన్న గోడదూకి పరారయ్యాడు. అందరూ చూస్తుండగానే పరారయినా ఆ యువకుడిని పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. రాయి గురితప్పింది. లేకుంటే ఎక్కడ తగిలినా ప్రానానికి ప్రమాదం ఏర్పడేదని సెక్యూరిటీ సిబ్బంది చెబుతున్నారు. తెనాలిలో జనసేన నేత పవన్‌కళ్యాణ్‌పై రాయి విసిరాడో వ్యక్తి. పవన్ సెక్యూరిటీ సిబ్బంది రాయిని పవన్‌పై పడకుండా పట్టుకున్నారు. ఆ వెంటనే రాయి విసిరిన యువకుడిని పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది. చితక బాదారు. దీంతో ఆ యువకుడికి ముక్కుల్లో నుంచి రక్తం కూడా వచ్చింది. మాట్లాడలేని స్థితిలో ఉన్న యువకుడిని పోలీసులు తీసుకెళ్ళారు. పోలీసులు వారి వెషన్ చెబుతున్నారు. మొత్తంగా రాళ్ల చుట్టూ ఏపీ రాజకీయం తిరుగుతోంది.

## ఓట్లను బహిష్కరిస్తామంటున్న రెండు గ్రామాలు

ఒంగోలు, ఏప్రిల్ 17 ప్రకాశం జిల్లా చంద్రశేఖరాపురం (సియస్ పురం) మండలం దర్శి గుంట్ల , బొంతవారి పల్లి గ్రామస్థులు 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించారు. ఆ రెండు గ్రామాల్లో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా కూడా రోడ్డు సౌకర్యం కల్పించలేని పాలకులు ఎన్నికల సమయంలో మాత్రమే వస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆ రెండు గ్రామాలకు రోడ్డు సౌకర్యం దశాబ్దాలుగా కలగానే మిగిలింది. ఎన్నికల వేళ ఎన్నో మాయమాటలు చెప్పి ఆ తర్వాత తమ ఊరు వైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రహదారులు ఏర్పాటు చేయాలి, లేకుంటే తమ ఊర్లోకి రావద్దు అని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఓట్లు అడిగేందుకు తమ గ్రామాలకు ఎవరు రావద్దంటూ నినాదాలు చేస్తున్నారు. నాయకులు మోసపూరిత మాటలు ఇకపై నమ్మే పరిస్థితిలో తాము లేమని చెబుతున్నారు. తాము చందాలు వేసుకుని రోడ్డుకు మట్టి తోలి బాగుచేసుకుంటే, పంచాయతీ పాలకులు మాత్రం బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని దర్శి గుంట్ల గ్రామానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో నాయకులు వస్తారని, ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత తమ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడరని, ఇక తాము ఎందుకు ఓట్లు వేయాలంటూ ప్రశ్నిస్తున్నారు. దాదాపు 25 సంవత్సరాలుగా పాలకులకు తమ గ్రామాలకు రోడ్డు వేయాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు.క్కడ వారికి ఏదైన ఎమెర్జన్సీ అయితే కనీసం అంబులెన్స్ కూడా రాలేని దుస్థితి. గతంలో ఒక గ్రామస్థుడిని పాము కాటు వేయడంతో అంబులెన్స్ రాక వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లలేక అతని ప్రాణం పోయింది. ఒక గర్భిణికు కూడా షడన్ గా నెప్పులు రావడంతో ఆసుపత్రికి తరలించడం లేటు అయి ఆమె ప్రాణాలు కూడా గాల్లో కలిసిపోయాయ్. అయితే ఇంత జరుగతున్నా ప్రభుత్వల్లో కానీ, ప్రజాప్రతినిధుల్లో కానీ చలనం కలగట్లేదు. ఏళ్ల తరబడి గ్రామస్థులు రోడ్డు కోసం ఆందోళనలు చేస్తున్నా కనీసం పట్టించుకుంటున్న ధాఖలాలు లేవ్. అయితే ఈసారి దర్శిగుంట్ల, బొంతవారిపల్లి ప్రజలు కలిసి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు గ్రామాల్లోకి ఏ రాజకీయ నాయకులు రావాలన్నా ముందుగా తమ ఊర్లకు రోడ్లు వేయించాలని బోర్డు పెట్టారు. రోడ్లు వేయించకుండా ఎవ్వరిని తమ గ్రామాల్లోకి అడుగు కూడా పెట్టనివ్వమని తేల్చి చెప్తున్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారుతున్నారు తప్ప తమకు మాత్రం ఈ అవస్థల నుండి విముక్తి కలడగం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు ఊర్లకు రోడ్లు వేసే వరకు ఈ గ్రామాల ప్రజలు ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు చెప్తున్నారు.ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ గ్రామస్థుల ఆవేదన పై దృష్టి సారించాలి. గత 25ఏళ్ళగా రోడ్లు కోసం నేతల, అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ఇక్కడ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి. ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలని దర్శిగుంట్ల, బొంతవారిపల్లి గ్రామాల ప్రజలు నిర్ణయించుకుని గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా ఈ రెండు గ్రామాల ప్రజల దశాబ్దాల కల సాకారం అవుతుందని ఆశిద్దాం.

# కాంగ్రెస్ గూటికి వైసీపీ అసంతృప్తులు

కాకినాడ, ఏప్రిల్ 17 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తులంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారా..? పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిక్కెట్టు ఆశించి భంగపడ్డ వారు చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ టిక్కెట్టు దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు అయితే చేస్తున్నారట. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధానంగా అధికార వైఎస్సార్ సీపీలో నలుగురు వరకు సిట్టింగ్ ఎమ్మెల్యేలు టిక్కెట్టు కోల్పోయారు. వీరిలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీతో ఇప్పటికే టచ్‌లోకి వెళ్లిపోగా ఒక్క వైసీపీ నాయకులే కాదు ఇతర పార్టీలో ఉన్న వారు కూడా కాంగ్రెస్ గనుక టిక్కెట్టు హామీ ఇస్తే వెంటనే జంప్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలోనే చాలా మంది నేరుగా కడపకు క్యూ కడుతున్నారట.. డైరెక్ట్‌గా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అపాయింట్‌మెంట్ తీసుకుని మరీ కలిసి వస్తున్నారు.. ఏపీలో ఏమాత్రం ఓటు షేరులేని కాంగ్రెస్ పార్టీ వైపుకు మరి ఎందుకు చూస్తున్నారు? అసలు కాంగ్రెస్ పార్టీకి ఏపీలో భవిష్యత్తు ఉందా అని అడిగితే.. మా ఉనికిని చాటుకోవడానికి అయితే పనికొస్తుంది కదా అంటూ బదులిస్తున్నారట. పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఈ సారి టిక్కెట్టు ఆశించి భంగపడ్డవారిలో ముందు వరుసలో ఉన్నారు.. ఆయనకు కాదని ఇక్కడ జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న విప్పర్తి వేణుగోపాలరావుకు వైసీపీ టిక్కెట్టు ఇచ్చింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తిలో మిగిలిపోగా ఆయన చాలా రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరం అయ్యారు. వైసీపీ అభ్యర్థి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటికి వెళ్లినా కనీసం తలుపు తీయని పరిస్థితి కనిపించింది. చాలా సేపు వేచి చూశాక చివరకు వచ్చి ముభావంగా పాంప్లెట్ తీసుకున్నారు. అయితే ఈ అసంతృప్తి వెనుక ఉన్న రివేంజ్‌ను ఎలా తీర్చుకోవాలి.. ఆయన అనుచరులు చాలా మంది స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగాలని సలహా ఇచ్చారట.. అయితే ఆయన దానికి అంగీకరించకపోగా చివరకు జమ్మలమడుగు వెళ్లిమరీ వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ బూత్ ఏజెంట్లును ఏర్పాటు చేసుకుని ఆఖరికి లెక్కింపు ఏజెంట్లు ఏర్పాటు వరకు ఒకటే ఖర్చు.. ఎలా చూసుకున్నా తడిపి మోపెడవుతోంది.. మరో పక్క ఇండిపెండెంట్ అభ్యర్థికి ఏ గుర్తు వస్తుందో తెలియదు.. విధం చెడినా ఫలితం దక్కాలన్న సామెత ఇక్కడ పనిచేస్తోందట.. జాతీయ పార్టీ, పైగా హస్తం గుర్తు అందరికీ తెలిసిన గుర్తు.. ఎంతో కొంత ఎన్నికల ఫండిరగ్ రానే వస్తుంది...

ఇంక భయం ఎందుకు అభయ హస్తం ఉండగా అంటూ కాంగ్రెస్ పార్టీ వైపు పరుగులు పెడుతున్నారట.. అయితే వీటికన్నిటికంటే ప్రధానంగా ఇందులో ఏదోలా ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశ్యమే ఎక్కువగా దాగుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తనను కాదని వేరే అభ్యర్థికి టిక్కెట్టు ఇస్తారా... అంటే టిక్కెట్టు కేటాయించిన వాని కంటే తానే పనికిరానివాడనా... కనీసం ఓ అయిదువేల ఓట్లు అయినా చీల్చలేనా.. అంటూ ఎన్నికల బరిలో కాలు దువ్వుతున్నారట.. అవసరమైతే కొన్ని చోట్ల ప్రత్యర్థితో సైతం టచ్‌లో వెళ్లి కాంగ్రెస్ తరపున పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నాను.. నా ప్రచారానికి మీరు కూడా సహకరించండి.. మీకు చాలా ప్రయోజనం ఉంటుందని భరోసా ఇస్తున్నారట.. ఇప్పటికే పలువురు ద్వితీయ శ్రేణి నాయకులు చాలా మంది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో టిక్కెట్లు దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఇక్కడ కూడా ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌నే నమ్ముకున్న వారు ఈ పరిస్థితిపై తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారట.

# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం




అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలు వారసత్వ సంపద పరిరక్షణకోసం ఒకరికొకరు వివిధ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలన్న ప్రధానలక్ష్యంతో ఈ ప్రపంచ వారసత్వ దినోత్సవం ఏర్పాటుచేయబడింది.ప్రపంచ దేశాలలోని వారసత్వ సంపద పరిరక్షణ అనే అంశంపై 'ఐక్యరాజ్య సమితి' (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్), 'అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో ఆఫ్రికాలోని ట్యూనీషియాలో 1982, ఏప్రిల్ 18న ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు వారసత్వ సంపద పరిరక్షణకు చేయవలసిన పనులు, నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. అలా సదస్సు ప్రారంభమైన ఏప్రిల్ 18వ తేదీని 'ప్రపంచ వారసత్వ దినోత్సవం'గా ప్రకటించాలని యునెస్కోకి ప్రతిపాదనలు పంపగా,. 1983లో ఆమోదించి ఏప్రిల్ 18వ తేదిని ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించింది.ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు.

భారతదేశం నుండి ఇప్పటివరకు 40 ప్రదేశాలు యూనెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో భారత్ నుండి స్థానం సంపాదించాయి.

సాంస్కృతిక ప్రదేశాలు మొత్తం 24 అందులో

1.ఆగ్రా కోట (1983)2.అజంతా గుహలు (1983)3.ఎల్లోరా గుహలు (1983)4.తాజ్ మహల్ (1983)5.కోణార్క సూర్య దేవాలయం (1984)6.మహాబలిపురం వద్ద గల కట్టడాల సముదాయం (1984)7.గోవా చర్చులు, కాన్వెంట్లు (1986)8.ఫతేపూర్ సిక్రీ (1986)9.హంపి వద్ద గల కట్టడాల సముదాయం (1986)10.ఖజురహో కట్టడాలు (1986)

11.ఎలిఫెంటా గుహలు గుహలు (1987)13.గ్రేట్ లివింగ్ చోళా టెంపుల్స్ (1987)13.పట్టడకళ్ కట్టడాల సముదాయం (1987)14.సాంచిలోని బౌద్ధ కట్టడాలు (1989)15.హుమాయూన్ సమాధి (1993)16.కుతుబ్ మినార్ కట్టడాలు (1993)17.భారతీయ పర్వత రైల్వేలు (1999)18.బోధ గయాలోని మహాబోధి ఆలయ సముదాయం (2002)19.భీమ్‌బేట్కా శిలా గుహలు (2003)20.చంపానేర్ పవాగాద్ ఆర్కియాలజికల్ పార్క్ (2004)21.ఛత్రపతి శివాజీ టెర్మినస్ (గతంలో విక్టోరియా టెర్మినస్) (2004)22.ఎఱ్ఱకోట (2007)23.జైపూర్ జంతర్ మంతర్ (2010)24.రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ (2013)25.రాణి కీ వావ్ (2014)26.గ్రేట్ హిమాలయాస్ జాతీయ ఉ ద్యానవనం (2014)27.బీహార్ లోని నలంద వద్ద ఉన్న నలంద మహావిహార పురావస్తు ప్రదేశం (2016)28.ది ఆర్కిటెక్చరల్ వర్క్ ఆఫ్ లే కార్బూసియర్ (2016)29.చారిత్రాత్మక నగరం అహ్మదాబాద్ (2017)30.విక్టోరియన్ అండ్ ఆర్ట్ డెకో ఎన్సెంబుల్ (ముంబై) (2018)31.జైపూర్ (2019)32.రామప్ప దేవాలయం (2021)33.ధోలావీరా (2021) ఉండగాసహజసిద్ధమైన ప్రదేశాలు (6) 1.కాజీరంగా జాతీయవనం (1985)2.కియోలాడియో జాతీయ ఉద్యానవనం (1985)3.మానస్ జాతీయ అభయారణ్యం (1985)4.సుందర్‌బన్స్ జాతీయ ఉద్యానవనం (1987)5.నందాదేవి, వాలీ ఆఫ్ ఫ్లవర్స్ నేషనల్ పార్క్ (1988)6.పశ్చిమ కనుమలు (2012)7.కాంచన్‌జంగ్ జాతీయ ఉద్యానవనం (2016)లు ఉన్నాయి.

## వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారికి స్నపన తిరుమంజనం

తిరుమల,తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం శ్రీరామనవమి ఆస్థానాన్ని పురస్కరించుకొని శ్రీసీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ మరియు

అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేద పఠనంతో శ్రీవారి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# శ్రీశైలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

శ్రీశైలం, శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం దేవస్థానం ఘనంగా నిర్వహించింది దేవస్థానానికి అనుబంధ అలయమైన ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఉదయం నుండి శ్రీసీతారామస్వామికి శ్రీప్రసన్నాంజనేయస్వామికి విశేష పూజలు నిర్వహించి పూజలనంతరం శ్రీసీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు.కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం ఫాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ,వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం,కంకణపూజ,యజ్ఞోపవీత పూజ,నూతన వస్త్ర సమర్పణ,వరపూజ, ప్రవర పఠన, మాంగల్య పూజ, శ్రీసీతాదేవికి మాంగల్య ధారణ,తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థానం అధికారులు,సిబ్బంది స్థానికులు భక్తులు తిలకించారు.అనంతరం దేవస్థానం భక్తులకు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మానసిక వికలాంగురాలిపై అత్యాచారం

చిత్తూరు,చిత్తూరు జిల్లా మల్లానూరులో దారుణ ఘటన జరిగింది. వికలాంగురాలు హారతి పై రమేష్ (45) అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేనీ సమయంలో వికలాంగురాలి పై అత్యాచారానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం వికలాంగురాలిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అత్యాచారానికి పాల్పడిన రమేష్ ను కఠినంగా శిక్షించాలని హారతి కుటుంబం కోరుతోంది

## ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న కూటమి అభ్యర్థులు

పెద్దాపురం ,టిడిపి జనసేన బిజెపి అమలుచేయనున్న సూపర్సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదలకు మేలు చేకూరుతుందని, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, విత్తనాల వెంకటరమణలు పేర్కొన్నారు . సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం జయహో బీసీ సభ కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం హయాంలోనే బీసీలకు మంచి జరిగిందని బీసీల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని కూటమి అభ్యర్థులు మాట్లాడుతూ తెలియజేశారు

## ఇక్కడ రాములోరి కళ్యాణం దసరా రోజున

కోనసీమ ,చైత్రమాసం శుద్ధనవమి రోజున ప్రపంచమంతా శ్రీరామ నవమి మహోత్సవం జరుపుకుంటుంది. ఘనంగా జగదేకవీరుడైన శ్రీ రామచనీద్రుడి కళ్యాణోత్సవంతో ప్రతి ఊరు మురిసిపోతుంది. శ్రీరామనవమి రోజు అన్ని గ్రామాల్లో రామాలయాలు భక్తులతో సందడిగా ఉంటాయి. ఇందుకు పూర్తి భిన్నంగా విజయదశమి అంటే దసరా రోజున శ్రీరామచంద్రుని కళ్యాణం చేసే గ్రామం ఒకటి ఉంది .కోనసీమ లో అమలాపురం పట్టణానికి సమీపంలో ఉన్న భీమ భక్తుని పాలెం లో మాత్రం శ్రీరామనవమి రోజు రాములు వారి ఆలయం లో ఎటువంటి సందడి కనిపించదు. ఈ గ్రామంలో నవమి రోజు శ్రీరామనవమి కళ్యాణం చేయరు దసరా రోజు గ్రామంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ గ్రామంలో ప్రధానంగా నివసించే వారంతా పెంకుటిల్లు నేత కార్మికులు. దీంతో వేసవికాలంలో వీరు ఇల్లు నేత పనుల నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్ళిపోతారు. ఈ పరిస్థితుల్లో గ్రామంలో ఎవరు ఉండకపోవడంతో దసరా రోజు కళ్యాణం నిర్వహించి శ్రీరాములు వారి పట్టాభిషేకం వేడుక చేయడం ఈ గ్రామంలో అనాదిగా వస్తున్న ఆచారం అని స్థానికులు చెబుతున్నారు.

## చిలమత్తూరులో వసుంధర ప్రచారం

సత్యసాయి శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర నాలుగవ రోజు ప్రచారం ఫుల్ జోష్ గా కొనసాగింది. తుమ్మలకుంట గ్రామంలో చింతపండు కూలీలతో ముచ్చటిస్తూ వసుంధర వారితోపాటు చింతపండు కొట్టి కూలీల్లో జోష్ నింపింది. 2014-19 వరకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు వసుంధరకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చింతపండుకు గిట్టుబాటు ధర కల్పించి సమస్య తీర్చుతామని వసుంధర హామీ ఇచ్చారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారధికి తమ విలువైన ఓట్లను వేయాలని వసుంధర ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రం బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఓటర్లకు సూచించారు. వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నందమూరి వసుంధర కు అడుగడుగున ప్రజలు నీరాజనం పట్టారు. ఫుల్ జోష్ తో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం చిలమత్తూరు మండలంలో కొనసాగుతోంది.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా అగ్నికుల క్షత్రియులు

అవనిగడ్డ,అవనిగడ్డలోని వికాస్ హైస్కూలు లో అగ్నికుల క్షత్రియ ఆత్మీయసమావేశం జరిగింది. ఈ సమావేశానికి కులస్థులు భారీగా తరలివచ్చారు. ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రావు, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లోవైసిపి కి పట్టం కట్టాలి. రాష్ట్రంలో అగ్నికుల క్షత్రియల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.మన కుల అభివృద్ధి అనేది వైసీపీ ప్రభుత్వలోనే జరిగింది అని అన్నారు. మన కులస్తులకు అందరూ కలిసి రానున్న ఎన్నికల్లో అవనిగడ్డ వైసీపీఎమ్మెల్యే అభ్యర్థి,సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంట్అభ్యర్థి గా సింహాద్రి చంద్రశేఖర్ రావు ప్యాన్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో డీజిల్ సబ్సిడీ 6 రూపాయలు ఇస్తే మత్స్యకార డీజిల్ సబ్సిడీ 9 రూపాయలకు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ది అని అన్నారు. గత ప్రభుత్వం వేట నిషేధ సమయంలో 4000 ప్రకటిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేట నిషేధ సమయంలో పదివేల రూపాయలు ఇస్తుందని గుర్తు చేశారు..

## రామ కళ్యాణానికి హాజరయిన ఎమ్మెల్యే దంపతులు

రామగుండం, శ్రీరామ నవమి సందర్భంగా రామగుండం నియోజకవర్గం లోని పలు రామాలయాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకుని నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. సతి సమేతంగా ఎమ్మెల్యే దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని అలాగే విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం శ్రీ సీతారామ చంద్రుల వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆదర్శ దంపతులుగా ప్రపంచానికి చాటి చెప్పిన నిబద్ధతగల జీవితానికి ఆది పురుషుడు శ్రీరామచంద్రుని జీవిత గాథ ఆదర్శం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడడం జరిగినది. అనంతరంఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులకు సాధారణంగా స్వాగతం పలికి వారిని శాలువాతో సత్కరించడం జరిగినది. శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కార్పొరేటర్లు ప్రముఖ నాయకులతోపాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు.

సీతారాముల కళ్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలో అమ్మవారి శాల సమీపంలో శ్రీ పట్టాభిరామ ఆలయం , ఎర్రగుడిదిన్నె లోని శ్రీరామాలయంలో, అప్పనపల్లి లోని రామాలయంలో, పెద్ద కంబలూరు లోని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి దంపతులు వేద పండితుల మంత్రోర్చన మధ్య సీతారాములకు సాంప్రదాయబద్ధంగా కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామంలోని పలువురు పెద్దలు హాజరయ్యారు. అలాగే రుద్రవరంలోని పట్టాభి రామాలయంలో చోలవేటి వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ను పండితులు సంప్రదాయపబద్ధంగా నిర్వహించారు. ఈ కళ్యాణమును తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించిన భక్తాదులందరికీ పండితులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## వైసిపి కోవర్ట్ కు మద్దతు ఇచ్చినందుకు ఎంత ముట్టింది తిక్కా రెడ్డి..!



శ్రీ ప్రస్థాన ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్దకడబూరు మండలంలోని పీకల బెట్ట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మూకిరెడ్డి మాట్లాడుతూ బాల నాగిరెడ్డి కొంత డబ్బులు రాఘవేంద్ర రెడ్డి కి ఇచ్చారని అందుకే ఎన్నికల బరిలో నిలబెట్టారని తిక్క రెడ్డి పలికారని గుర్తు చేశారు, మళ్లీ ఈరోజు వైసిపి కోవర్ట్ కు మద్దతు ఇచ్చినందుకు మరి మీకు ఎంత డబ్బులు ముట్టిందని టిడిపి నేత తిక్కారెడ్డిని ప్రశ్నించారు, అప్పుడు అన్న మాటలు గుర్తున్నాయా తిక్కా రెడ్డి వైసిపి కోవర్ట్ రాఘవేంద్ర రెడ్డికి సపోర్ట్ చేసే ప్రసక్తే లేదని ప్రకటించిన మరి మీరు వైసిపి కోవర్ట్ రాఘవేంద్ర రెడ్డికి సపోర్ట్ చేయడానికి సిగ్గుందా అని మండిపడ్డారు, తిక్క రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయే మనిషి అని అన్నారు, తిక్క రెడ్డి మాయ మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు,

## శ్రీ పెద్ద లక్ష్మమ్మ అవ్వ ఆలయ నిర్మాణానికి సహకరిస్తాంనా వంతుగా ఎల్లప్పుడూ అండగా ఉంటా వై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హామీ..!

ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి..!

శ్రీ ప్రస్థానం ప్రతినిధి భీమన్న రిపోర్టర్:పెద్ద కడుబూరు మండలంలోని గ్రామదేవత శ్రీ పెద్ద లక్ష్మమ్మ నూతన ఆలయ నిర్మాణం కొరకు వైసిపి మండల నేతలు రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,రవిచంద్ర రెడ్డి, శివరామిరెడ్డి ,విజయేంద్ర రెడ్డి, నవీన్ రెడ్డి ,గండ్ల జంభన్న ,ఆలయ పూజారి విశ్వ బ్రాహ్మణ నరసింహ ఆచారి మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి తమ వంతుగా నూతన ఆలయ నిర్మాణం కొరకు సహాయం చేయాలని కోరారు, ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, మాట్లాడుతూ నా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు, హామీ ఇచ్చినందుకు విశ్వబ్రాహ్మణ నరసింహ ఆచారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,



# అంగ రంగ వైభవంగా "జగదభి రాముడి" కళ్యాణ మహోత్సవ వేడుకలు.





దొర్నిపాడు, ఏప్రిల్: 17, శ్రీ ప్రస్థానం న్యూస్::- శ్రీరామ నవమి పండుగ ను పురస్కరించుకుని మండల కేంద్రమైన దొర్నిపాడు తో పాటు క్రిష్టిపాడు, రామచంద్రాపురం, ,గ్రామాల్లో గల రామాలయాలల్లో మంత్రోత్సాల మధ్య గ్రామ పెద్దలు,భక్తుల జయజయ ధ్వానాలతో బుధవారం "జగదభి రాముడి" కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది.ముందుగా సీత రాముల విగ్రహాలను పాలాభిషేకం చేసిన పిదప గ్రామ పెద్దలు, పట్టు వస్త్రాలు సమర్పించి విగ్రహాలంకరణ చేసిన అనంతరం అర్చకుల వేద మంత్రాల మధ్య శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు..రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలను మండలం లోనీ అన్ని గ్రామాల్లో నీ రామాలయాలలో ప్రతియేటా ఆనవాయితీగా జరుపుకుంటామని, ఈ కళ్యాణోమహోత్సవాన్ని వీక్షించేందుకు యువతీ యువకులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాలను నిర్వహించు నున్నట్లు వారుతెలిపారు. ఈ శ్రీరామ నవమి పర్వదినాన ప్రతి ఇంటిలో వడ పప్పు, పానకంను వంటి తీర్థ ప్రసాదాలను దేవుని కి నైవేద్యంగా సమర్పిస్తారన్నారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రీరాముడి జన్మదినమైన చైత్ర శుద్ధ నవమిని హిందువులు అత్యంత వేడుకగా జరుపు కుంటామన్నారు. శ్రీరాముడు హిందువులందరికీ ఆరాధ్య దైవంగా భావించి ఆరాధిస్తామనీ ఈ రోజూ శ్రీ రాముని భక్తి శ్రద్ధలతో పూజిస్తే మంచి జరుగుతుందని అన్నారు .ఎన్ని కష్టాలు వచ్చినా ఆడిన మాట తప్పక ఒకే బాణం ఒకే మాట అన్న రీతిలో సాగిన రాముని జీవితము, ఆదర్శం, అందుకే రాముడు నడిచిన మార్గాన్ని రామాయణం, పారాయణం చేసు కుంటారని వారు తెలిపారు. ప్రతి ఏటా ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలను ఊరూరా ఉత్సవాలుగా జరుపుకో వడంతో పాటు ఉత్సవ పల్లకిలో శ్రీ సీతారాముల విగ్రహాలను గ్రామ పరిధిలో మంగళ వాయిద్యాలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ గ్రామంలోని పురవీధుల్లో ప్రజలచే పూజలు నిర్వహిస్తూ ఊరేగించిన అనంతరం శ్రీ రాముని దేవాలయంలో కొలువు తీరుతారు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు...

# ఏప్రిల్ 18వ తేది నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం




ఏప్రిల్ 18వ తేది నుండి 25వ తేది వరకు నామినేషన్ల స్వీకరణ


ఏప్రిల్ 29వ తేది నామినేషన్ల ఉపసంహరణ

జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

కర్నూలు, ఏప్రిల్ 17:- ఏప్రిల్ 18వ తేది నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుందని, నామినేషన్ల ప్రక్రియలో ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు.. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల సంసిద్ధత పై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేదిన సార్వత్రిక ఎన్నికలు-2024కు సంబంధించి కర్నూలు పార్లమెంటు, కర్నూలు పార్లమెంటు లో ఉండే 7 అసెంబ్లీ స్థానాలు, నంద్యాల పార్లమెంటులో భాగంగా ఉండే పాణ్యం నియోజకవర్గానికి కూడా నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందన్నారు. 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 8 మంది రిటర్నింగ్ అధికారులతో పాటు కర్నూలు పార్లమెంట్ కి సంబంధించి రిటర్నింగ్ అధికారిగా ఉండే తనతో సహా ఏప్రిల్ 18వ తేది ఉదయం 11 గంటల నుండి నామినేషన్లు తీసుకొనుటకు సిద్ధంగా ఉంటామన్నారు. ఏప్రిల్ 18వ తేది నుంచి ఏప్రిల్ 25వ తేది వరకు ఉ .11గం.ల నుండి మ.3గం.ల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు ఆదివారం, ప్రభుత్వ సెలవు రోజుల్లో స్వీకరించే అవకాశం ఉండదన్నారు.. నామినేషన్లు వేసే వారు మధ్యాహ్నం 3 గంటల లోపు రావాలని, 3 గంటల తర్వాత క్యూ లైన్ లో ఉండే వారికి టోకెన్స్ ఇచ్చి వారి నుండి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత వస్తే నామినేషన్లు స్వీకరించడం జరగదన్నారు. ఏప్రిల్ 25వ తేది నాటికి జిల్లాకు కేటాయించిన జనరల్ అబ్జర్వర్లు వస్తారని, ఏప్రిల్ 25 వ తేది నాటికి నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏప్రిల్ 26 వ తేదిన అబ్జర్వర్ల ఆధ్వర్యంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్క్రూటినీ చేయడం జరుగుతుందన్నారు. నామినేషన్ ఉపసంహరణ చేసుకోవాలంటే ఏప్రిల్ 29తేది వరకు సమయం ఉందన్నారు. నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తయినప్పటి నుండి ప్రింటింగ్ చేయించడం, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయించడం, ఈవీఎంలు కమిషనింగ్ చేసుకోవడం, పిఓ, ఏపిఓ లకు మరొకసారి శిక్షణ తరగతులను నిర్వహించుకోవడం లాంటి కార్యక్రమాలను ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆన్లైన్లోనూ నామినేషన్లు సమర్పించే వెసులుబాటును ఎన్నికల కమిషన్ సువిధ పోర్టల్లో కల్పించిందని, ఆన్లైన్లో నామినేషన్లు సమర్పించినప్పటికీ సంబంధిత పత్రాలను ఫిజికల్ గా సంబంధిత నియోజకవర్గ ఆర్వోలకు చివరి నామినేషన్ తేది నాటికి అందజేయాల్సి ఉంటుందని, సమర్పించని యెడల నామినేషన్ గా పరిగణించబడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ శాతాన్ని గతంలో కంటే ఎక్కువగా తీసుకొని వచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా గత ఎన్నికల్లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాలలో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదయిందని అందుకుగాను ఈ నియోజకవర్గాల మీద ప్రత్యేక దృష్టి సారించి ఏ పోలింగ్ కేంద్రంలో తక్కువ శాతం పోలింగ్ నమోదయిందో సంబంధిత పరిసరాలలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అంతే కాకుండా వీడియో, నాటకాలు, పాటల రూపంలో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలు నిర్వహించి కర్నూలు జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సివిజిల్ లో ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో గతంలో జిల్లా యావరేజ్ 64 శాతం ఉండేదని, ఇప్పుడు 89 శాతానికి పురోగతి తీసుకొని రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఎన్నికల నియమావళి ప్రవర్తనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన 40 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. 294 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాకు 2 ఇంటర్ స్టేట్ బార్డర్లు ఉన్నందున క్యాష్, లిక్కర్ మూమెంట్ ఎక్కువగా ఉంటుందనే భావనతో జిల్లాలో ఉన్న 2, 204 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు.. ఎన్నికల కమిషన్ నుండి ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలనే అంశంపై స్పష్టత వచ్చిన వెంటనే ఆ మేరకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయని పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను, వీడియో గ్రాఫర్లను, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు త్రాగునీరు, షెడ్, పిడబ్ల్యుడి ఓటర్లకు వీల్ చైర్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులకు కేటాయించిన సిబ్బందిలో ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, విధులు నిర్వహించలేమని మొదటి విడత లో 400 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 190 మంది కేసులు జెన్యూన్ గా ఉన్నందున వారికి మినహాయించడం జరిగిందని, అదే విధంగా నిన్న కూడా 800 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జెన్యూన్ గా ఉంటే తప్పకుండా మినహాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు జయమ్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారి మరియు మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు..

# 40 డిగ్రీలు దాటిన టెంపరేచర్

హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ రోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. ఈరోజు నుండి 2 రోజులు తెలంగాణ రాష్టంలో కొన్ని జిల్లాలలో అక్కడ అక్కడ గరిష్ట ఉష్ణోగ్రత్తలు క్రమేణా 2 నుంచి 3 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు.తెలంగాణలోని కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు.హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 40 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 39.1 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27.1 డిగ్రీలుగా నమోదైంది. 39 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. రాయలసీమ మీద ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ



ట్రోపో ఆవరణలో దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడవచ్చు.దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వడగాలులు రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## వైసిపి కి భారీ షాక్...

టిడిపి లోకి కొనసా గుతున్న వలసలు...



దొర్నిపాడు,ఏప్రిల్:17, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొర్ని పాడు మండలంలోనీ వైసీపీ నాయకులు కార్యకర్తలు పార్టీని వీడి టిడిపిలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.. తాజాగా మండల పరిధిలోని బుర్రా రెడ్డి పల్లె, గ్రామ వైసిపి సర్పంచ్ గుండ్రాతి బాలసుబ్బయ్య రాజ్యలక్ష్మి,ల దంపతులు తమ అనుచర వర్గం నుంచి 8 మంది వార్డ్ మెంబర్లు తో సహా సుమారు 200 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ మంత్రి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిల ప్రియ, భార్గవ రామ్,ల ఆద్వర్యం లో బుదవారం తెలుగదేశం పార్టీలో చేరారు.. వీరందరికి కూడా భూమా అఖిల ప్రియ, టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు... ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బాల సుబ్బయ్య, రాజ్య లక్ష్మి,ల దంపతులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సర్పంచ్ లకు తీవ్ర అన్యాయం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు.. చంద్ర బాబు నాయుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తమకు నచ్చయనీ పేర్కొన్నారు.. భూమా అఖిల ప్రియ,నాయకత్వంలో తమకు న్యాయం జరుగుతుందని నమ్మి టిడిపి లో చేరినట్లు వెల్లడించారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాద్యక్ష్యులు భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సిద్ది సత్యం, గ్రామ టిడిపి నాయకులు, ఎల్. వెంకట నాయుడు, మల్బురి దయానంద రావు, అమరసాని రవి, జిల్లా సుబ్బారాయుడు,జనసేన, బిజే పి, కూటమికి చెందిన నాయకులు కార్యకర్తలు భూమా శోబా నాగి రెడ్డి,దంపతుల అభిమానులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విస్తృతం గా వాహనాల తనిఖీలు..



దొర్నిపాడు, ఏప్రిల్: 17, శ్రీ ప్రస్థానం న్యూస్ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో వాహనాల తనిఖీలు విస్తృతం కొన సాగుతున్నాయి.. బుదవారం స్థానిక పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ. సురేష్,పోలీస్ సిబ్బందితో కలిసి కార్లు , జీపుల తో పాటు పలు రకాల వాహనాలు ఆపి తనిఖీలు చేస్తున్నామన్నారు... అక్రమంగా నగదు మద్యం, ప్రలోభ పెట్టే వస్తువులు తరలిస్తున్నారా అనే కోణంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్నట్లు మండల ఎస్ఐ. సురేష్ తెలిపారు...

## కనగ కనగ కమనీయమే

నందికొట్కూరు భగవద్గీతలో శ్రీకృష్ణుడు సాధు స్వభావులను రక్షించడానికి దుష్ట కార్యాలు చేసే వారిని శిక్షించడానికి ధర్మాన్ని స్థాపించడానికి ప్రతి యుగములోనూ అవతరిస్తానంటూ భగవంతుడు చేసిన వాగ్దానం ఇది శ్రీకృష్ణ అవతారం కన్నా ముందు ధర్మ సంస్థాపన కోసం ఆయన ఈ భూమి మీద శ్రీరాముడిగా మహావిష్ణువు అవతరించాడు. కుమారుడిగా, సోదరుడిగా, భర్తగా,తండ్రిగా, పాలకుడిగా, అప్పటికి ఇప్పటికీ ఎప్పటికీ ఆదర్శంగా నిలిచాడు. ఆయన పాలన రామరాజ్యంగా ప్రజా హృదయాలలో సుస్థిరంగా నిలవడానికి కారణం ఆయనలో మూర్తిభవించిన అనేక సుగుణాలు నాయకత్వ లక్షణాలు శ్రీరాముడు ఎల్లప్పుడు విలువలకే కట్టుబడ్డాడు. నీతి నిజాయితీ సమగ్రతలను ఏనాడు విడనాడలేదు. ఆయన నుంచి నాయకుడిని గొప్ప పాలకుడిని రామాయణంలోని ప్రతి సందర్భం నిరూపిస్తుంది. నా ఊహలోని రాముడు ఈ భూమి మీద పూర్వము జీవించి ఉండవచ్చు లేకపోవచ్చు కానీ రామరాజ్యం అని పురాతనమైన భావన అత్యంత ప్రజాస్వామిక మైనందనడంలో సందేహం లేదు అక్కడ అతి మామూలు వ్యక్తి కూడా తాత్పర్యంతో ఖర్చుతో కూడిన తతాంగం లేకుండా త్వరితమైన న్యాయాన్ని పొందుతాడు. రామరాజ్యం అంటే స్వచ్ఛమైన నైతికత ఆధారంగా ప్రజలకు సంక్రమించే సార్వభౌమాధికారం అని మహాత్మా గాంధీ చెప్పారు. శ్రీ రామ నవమి శ్రీరాముని పుట్టినరోజు కాదు ఆయన పట్టాభి శిక్షుడైన రోజు నాడు రామరాజ్యం ఆరంభమైన రోజు ప్రజాపాలనలో ఆయన చూపిన మార్గం ఏ యుగానికైనా ఆదర్శమే. ఈ సందర్భంగా శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు సీతా రాముల కళ్యాణము ఎంతో వైభవంగా కొనసాగింది. వందలాదిగా భక్తులు తరలివచ్చి రాములోరి పెళ్లిని ఆనందంగా తిలకించారు. ఈ వివాహ మహోత్సవంలో వేద పండితుడు జంద్యాల.సురేష్ శర్మ , రామనారాయణ, తదితరులు పాల్గొన్నారు.వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని వివాహానికి తరలి వస్తున్న భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయా ప్రణంగాణం మారుమ్రోగినది.

## కోడికత్తి రెండవ ఎపిసోడ్ కోసం ఎదురుచూపులు

విశాఖపట్నం,రాష్ట్ర ప్రజలు కోడి కత్తి రెండవ ఎపి సోడ్ చూస్తున్నారని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి పట్టా భిరాం అన్నారు.విశాఖ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కోడికత్తి 2.0 ను చూస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారని ఏదో ఒక విధంగా సానుభూతి తో ఓట్లు పొందాలని చూస్తున్నా రని,గత ఎన్ని కల్లో కోడి కత్తి డ్రామా ఆది అమాయ కపు దళిత యువకుడు శ్రీను బలిప శువును చేశారని చెప్పారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757